నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి: 3  సంచిక: 256  గురువారం, 09 జనవరి, 2025  పేజీలు - 4  వెల : 3/-









## కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

- గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది
- 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది.
- కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది
- ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది
- అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో

## పేద, మధ్య తరగతి ప్రజలకు

# తీపికబురు!

- రేషన్ కార్డుకోసం దరఖాస్తుచేసుకున్న వారి వివరాలు పరిశీలించిన ప్రభుత్వం..
- వీరికి కొత్త రేషన్ కార్డులను జనవరి 26న అందించనుంది
- అర్హులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు
- ఈనెల15వ తేదీ నుంచి వారం రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించే అవకాశం
- రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలనే ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం



హైదరాబాద్

పేద, మధ్య తరగతి ప్రజలు ఏవైనా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పొందాలంటే ఇప్పటివరకు కొలబద్ధ రేషన్ కార్డు. అందుకే ప్రతి సామాన్య కుటుంబం రేషన్ కార్డు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తుంటారు. ప్రతినెలా తీసుకునే రేషన్ కంటే ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు రేషన్‌కార్డు తప్పనిసరి నిబంధన పెట్టడంతో ఆ కార్డుకు ఎక్కువ డిమాండ్ ఉంది. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని ప్రజలు ఎదురుచూసినా ఫలితం దక్కలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కొత్త రేషన్ కార్డుల జారీకి మంత్రిమండలి ఇటీవల ఆమోదం తెలపడంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న జనంలో మళ్లీ ఆశలు



## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం

- రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన
- చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు
- కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు"
- ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా?




## ఇప్పటికే భారత్‌తో సహ ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ..

- దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదు
- బాంబ్ పేల్చిన ఐసీఎంఆర్
- హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహ ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉంది
- శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉంది
- వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



- మోదీ ముందు చిట్టా విప్పిన రేవంత్...
- బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలి
- తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది
- ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలి
- రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోంది
- రీజనల్ రైల్ అవసరం కూడా ఉంది

హైదరాబాద్

చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొని ప్రసంగించారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా



### ఎయిర్‌పోర్టును తలపించేలా

## చర్లపల్లి రైల్వే స్టేషన్

- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది
- తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతుంది
- సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు
- భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం
- కోట్లాది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయి

హైదరాబాద్

సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్‌గా -




## డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

- మళ్లీ నిర్వహించేది ఎప్పుడో తెలుసా..?
- షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా
- తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది
- చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

- అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు
- సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తాం



# తెలంగాణ ఓటర్లు.. 3.35 కోట్లు

- సవరించిన జాబితా వెల్లడించిన ఈసీ
- తెలంగాణలో కొత్త ఓటరు జాబితాను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- సవరించిన ఓటరు జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు
- 1,66,41,489 మంది పురుష... 1,68,67,735 మంది మహిళా ఓటర్లు
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు



హైదరాబాద్

తెలంగాణకు సంబంధించి సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,66,41,489 మంది పురుష ఓటర్లు, 1,68,67,735 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అదేవిధంగా మరో 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కూడా రాష్ట్రంలో ఉన్నారు. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న ఓటర్లు 5,45,026 మంది కాగా, 85 ఏళ్లు దాటిన వృద్ధ ఓటర్ల సంఖ్య 2,22,091 గా ఉన్నది. ఎన్ఆర్ఐ ఓటర్లు 3,591 మంది ఉన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇక

## సంక్రాంతి పండుగకి ఊరు వెళ్తున్నారా అయితే తస్మాత్ జాగ్రత్త...



(వాస్తవ తెలంగాణ దినపత్రిక పేట్-బషీరాబాద్ జనవరి-09): సంక్రాంతి పండుగకి సొంత ఊర్లకు వెళుతున్న ప్రజలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషను ఎస్.హెచ్.ఒ.వారు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని బుధవారం నాడు పోలీస్ స్టేషనులో అవగాహన వాహనాన్ని సి.ఐ.విజయ్ వర్ధన్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకై హైదరాబాదులో నివాసం ఉండే ప్రజలు సోంత ఊర్లకు వెల్లడం జరుగుతుదని అలాంటి వారు ముందుగా ఇంటి తలుపులకు సెంట్రల్ తాళల్లను అమర్చాలని విలువైన వస్తువులను( డబ్బు.బంగారం) వంటి వాటిని స్ధానిక బ్యాంకులో లాకర్లలో పెట్టుకోవాలని సాధ్యమైనంతవరకు ఇంటికి సి.సి.కేమేరాలను అమర్చుకోవాలని అన్నారు.కాలనీలో అనుమానాస్పదంగా ఎవ్వరైనా కనిపిసై పోలీస్ వారి 100 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఊర్లకి వెల్లెముందు పక్కవారికి లేదా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ మరియూ దోపిడిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది పనిచేస్తుందని ప్రజలు పోలీస్ వారికి సహకరించి నేర నియంత్రణను అరికట్టడానికి సహకరించాలని అన్నారు.

ఎలాంటి సమాచారం కావాలన్న పోలీస్ వారిని సంప్రదించాలని ప్రజలకు పోలీస్ డయల్ 100 మరియు ఎన్.హెచ్.ఓ.పేట్-బషీరాబాద్ 9490617229, 8712663248 కాల్ చెయ్యాలని ప్రజలకు వారు సూచించారు.

## పేదలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్...







కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 13వ వార్డు కి చెందిన సత్తమ్మా భర్త అనారోగ్యం తో చనిపోయారు. హాస్పిటల్ ఖర్చు లో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ 60000/రూపాయలు. చెక్కు నూ నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో అందించారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తేళ్ల శ్రీధర్ జరిగింది.టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ ,మాజీ వార్డ్ మెంబర్ బండారు శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్, ఎల్లమయ్య పాల్గొనడం జరిగింది.

## జననేత మైనంపల్లి కి జన జననీరాజనాలు...

**– మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 వాహనాలతో భారీ ర్యాలీ...**



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మనోహరబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొంపల్లి నుండి తూప్రాన్ వరకు భారీ కటౌట్లతో కాంగ్రెస్ జెండాలతో కార్లు బైక్ లు కలిపి వెయ్యి వాహనాలతో భారీ ర్యాలీ గా బైక్ కార్ లతో ర్యాలీ తీసి ఘన స్వాగతం పలికారు. పుట్టినరోజు శుభాకాంక్షలు మైనం పల్లి అన్న అంటూ శుభాకాంక్షల నినాదాల మధ్య సభకు చేరుకున్న మైనం పల్లి హనుమంతరావు మొదట కల్లకల్ బంగరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మనోహరబాద్ ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం మనోహరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేసి మహిపాల్ రెడ్డి, మైనం పల్లి ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ,నాచారం కి బయలుదేరారు.అనంతరం పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిద్ధిపేట ఇంచార్జి తీగల హరికృష్ణ,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మనోహరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్,మండల మైనార్టీ నాయకులు జావీద్ పాషా,మండల ఉప సర్పంచ్ల ఫోరం మన్నె ధర్మేందర్, తూప్రాన్ మనోహరాబాద్ మేడ్చల్ ప్రాంతాల నుండి భారీగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రాగా అందరి సమక్షంలో కేకును కట్ చేశారు, అనంతరం మహిపాల్ రెడ్డి కేకు ను హనుమంతరావుకు తినిపించారు, కార్యకర్తలు నాయకులు నినాదాలు మధ్య జన్మదిన వేడుకలు భారీగా నిర్వహించారు,అనంతరం సఫాయి కార్మికులకు చీరలను పంపిణీ చేయగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్వల్పంగా పెరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య



మేడ్చల్ వాసవ తెలంగాణ 2024 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలను మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంక రెడ్డి వెల్లడించారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రోడ్డు ప్రమాదాల వివరాలను వెల్లడించారు. 2023 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల కన్నా 2024 లో రోడ్డు ప్రమాదాల సంఖ్య స్వల్పంగా పెరిగిందని ఏసీపీ తెలిపారు. 2023లో 108 రోడ్డు ప్రమాదాలు జరగా 2024లో 113 రోడ్డు ప్రమాదం జరిగాయని ఏసిపి ప్రకటించారు. ముఖ్యంగా వ్యతిరేక దిశలో వాహనం నడపడమే కాకుండా మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు వాహనదారులు వ్యతిరేక దిశలో ప్రయాణించకుండా మేడ్చల్ జాతీయ రహదారిపై యూటర్న్ లను పెంచామని ఏసిపి చెప్పారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై 70కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఘోర రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారిలో మధ్య వయసు వారే అధికమని,వారిపైన ఆధారపడి కుటుంబీకులు ఉంటారని కుటుంబంలో ఓ వ్యక్తి మృతి చెందితే కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉ ండవచ్చని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి వాహనదారులకు సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించిన వారిపై అలాగే వ్యతిరేక దిశలో వాహనం నడిపిన ఘటనలపై 32 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని చెప్పారు. జాతీయ రహదారిపై 7బ్లాక్ స్పాట్లు ఉండగా వాటిని 5కు తగ్గించామని పేర్కొన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటించాలని ఎసిపి వెంకట్రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.

**– ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి.**





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం జిల్లా నూతన పోలీస్ గ్రౌండ్ నందు ఘనంగా ప్రారంభమైన డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి . పాల్గొన్నారు. అనతరం గౌరవ వందనం స్వీకరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఖాకీ బట్టలతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో దిగారని. డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు... ఇలా హోదాలను పక్కన పెట్టి తమ జట్టును గెలిపించుకునేందుకు కలిసికట్టుగా పోరాడాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నిత్యం పనిఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న పోలీసులకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. క్రీడలు పోలీసులకు ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గెలుపోటములు ముఖ్యంకాదని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు. సమాజంలో పోలీసు పాత్ర అనేది అత్యంత కీలకమని, పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి, శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు బాగా దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా ఆడాలని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ గెలుపుకోసం ఆడాలని, క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, జిల్లా పేరును నిలపడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలంటూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం మనిషి జీవితంలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిత్యం సాధన చేస్తూ ఉండడం వలన దైనందిన కార్యక్రమాల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనవచ్చని అన్నారు.జిల్లాలో మూడవ సారి ఈ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఘనంగా ఈ ఏర్పాట్లను చేసిన ఆర్మడ్ రిజర్వ్ అధికారులను అభినందించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా పావురాన్ని గాలిలోకి వదిలారు. పోలీసు అధికారులు, సిబ్బందికి మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, 4ఐ100 రిలే,,టగ్ ఆఫ్ వార్,డిస్కస్ త్రో,షాట్ ఫుట్,షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది జిల్లాలోని రెండు పోలీస్ సబ్ డివిజన్ల నుండి, ఏ.ఆర్.హెడ్ క్వాటర్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ఏ.ఆర్ డి.ఎస్.పి.రంగ నాయక్ జిల్లా సి.ఐ.లు, ఆర్.ఐ. ఎస్.ఐ లు, ఆర్ ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించాలి

**– ట్రస్మ సమావేశం లో పలు సూచనలు చేసిన**


**– జనార్దన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్**




మేడ్చల్ వాస్తవ తెలంగాణ నాణ్యమైన విద్యతోపాటు, వృత్తి నైపుణ్యతను పెంపొందించే విధంగా విద్యా విధానం కొనసాగాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పూర్వ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం గుండ్ల పోచంపల్లిలో జరిగిన ట్రస్మ మొదటి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మ) అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానము ఉండేటట్లుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలోనే బీజం పడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వృత్తిపరమైనటువంటి పనులు చేసేందుకు మన దేశానికి బీహార్ నుంచి కూలీలు ఎలా అయితే వస్తున్నారో, రానున్న రోజులలో ప్రపంచంలోని ప్రతి దేశానికి మన పౌరులు అవసరం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు వృత్తి నైపుణ్యతను కలిగినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా మన దేశంలో యువత 60% కంటే ఎక్కువగా ఉందని ఇది సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇంగ్లీష్ విద్య నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను మర్చిపోవడం భావ్యం కాదన్నారు. తాను విద్యాశాఖ కమిషనర్ గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల స్థితిగతులపై అధ్యాయం చేసిన అంశాలను గుర్తు చేసుకున్నారు. ఇంగ్లీష్ బోధన క్లిష్టతను సమస్యలను గుర్తించి,, రెండు భాషల్లో పుస్తకాలు ఉండాలన్న ఆలోచనతోనే తెలుగు అకాడమీ పుస్తకాలలో రెండు భాషలను ముద్రించామని గుర్తు చేసుకున్నారు. మన మాతృభాషతో పాటు జర్మనీ, జపనీస్ ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా 2020 ఆచార్య ఎన్ బి సుదర్శన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి కల లు కన్నట్టుగా ప్రతి విద్యార్థిని సైంటిస్ట్ గా తయారు చేయాలని, తధానుగుణంగా పాఠశాలను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను వంద శాతం ఉద్యోగి గా కాకుండా, ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే అనిల్ కుమార్ , కోశాధికారి కె శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ ఫౌండర్ కందాల పాపి రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ సి రామచందర్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ మరియు మీడియా సెల్ కన్వీనర్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగుల జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు చింతా సాయినాథ్ గారు పేర్కొన్నారు విధుల్లో చేరిన నాటి నుంచి అర్హిశలు కృషి చేస్తే విరమణ అనేది ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వ్యాయామ విద్య ఉ పాధ్యాయులు అహ్మద్ పదవి విరమణ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింత సాయినాథ్ గారు పాల్గొన్నారు. పదవి విరమణ చేసిన వ్యామ విద్యా ఉపాధ్యాయులు మహమ్మద్ షర్ఫుద్దీన్ అహ్మద్ గారిని చింత సాయినాథ్ గారు సెలవుతో సన్మానించి పూలమాలతో సత్కరించారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్ ఎం.వి అన్వర్, వసూల్, సైకిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ కరెంటు, ఫ్రీ బస్, రుణమాఫీ పై, ఆర్బిఐ ఆందోళన.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం....... రైతు రుణమాఫీ, పొలాలు ఇళ్లకు ఫ్రీ కరెంటు, ఫ్రీ బస్సు, ఫ్రీ సిలిండర్, మహిళలు, రైతులు యువకులు నగదు బదిలీ వంటి రాష్ట్రాల సబ్సిడీలతో ఒత్తిడి పెరుగుతుంది అని ఆర్.బి.ఐ తెలిపింది. వాటిని నియంత్రించి, రే షా నైలైజేషన్ చేసుకోవాలని పేర్కొంది. ఇలాంటి ఖర్చుల వల్ల వనరులు తగ్గిపోయి. సామాజిక, ఆర్థిక మౌలిక నిర్మాణాలకు వాటిని వాడుకునే సామర్థ్యం నశిస్తుందని ఈ భారం తగ్గించుకొని క్యాపిటల్ స్పెండింగ్ పెంచుకోవాలని ఆర్బీఐ సూచించింది. నేషనల్ పార్టీలు గానీ ప్రాంతీయ పార్టీలు గానీ ఎలాంటి ఫ్రీ రుణాలు ఫ్రీ బస్ పాసులు మహిళలకు ఫ్రీ ఇచ్చేటటువంటి మాఫీలు గాని ఏవి ఇచ్చినా ఇబ్బందులు పడేది రాష్ట్ర ప్రజలే అని %=దీ×% తెలిపింది. రాజకీయ నాయకులు చేస్తున్నటువంటి మితిమీరిన హామీలు ఏ రాష్ట్రంలోనైనా పెట్టినట్లయితే ఆ రాష్ట్రాలు మాడి మషాయిపోతాయని వారు తెలిపారు. మితిమీరిన హామీలు ఇవ్వకుండా సామాజిక ఆర్థిక మౌలిక నిర్మాణాలకు వాటిని వాడుకునే సామర్థ్యం పెంచుకోవాలని సూచించింది. ఏది ఏమైనా అసలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు గానీ నేషనల్ పార్టీలు గానీ చేస్తున్నటువంటి పరిపాలన ప్రజలకు నచ్చే విధంగా లేదని ఇవన్నీ ఫ్రీగా పెట్టే బదులు మహిళలకు గాని రైతులకు గాని ఎటువంటి యువకులకైనా ఫ్రీగా చదువుకునేందుకు మార్గదర్శకాలు సూచించాలని తెలిపారు. చదువుకో లేనటువంటి ఇలాంటి మాఫీలు ఎందుకు అని వారు ప్రశ్నించారు. ఇంకో విషయం ఆరోగ్యం అన్నిటికంటే ముఖ్యం ప్రతి మనిషికి ఆరోగ్యం అంటే అన్నిటికంటే ముఖ్యమని తెలుసుకోవాలి. వైద్యము సదుపాయాలు ఆరోగ్య సదుపాయాలు ప్రతి విలేజ్లో ప్రతి పల్లెటూర్లో గాని హాస్పిటల్స్ పెట్టి ఆరోగ్య నియంత్రణ చేస్తే నైలైజర్స్ తగ్గిపోతాయని సామాజిక ఆర్థిక మూలిక నిర్మాణాలకు వాటికి ఆధారపడి ఉంటాయని వారు తెలిపారు. హామీలు ఇచ్చి అందులో సగము అమలు చేసి సగం ముంచేసి ప్రజలకు ఇబ్బందుల్లో పెట్టి ఇలాంటి గవర్నమెంట్లను రూట్లో పెట్టాలంటే ఆర్.బి.ఐ ఏమి చేయలేదు కాబట్టి, సుప్రీంకోర్టు గాని ఉన్నత న్యాయస్థానాలు వారిని కంట్రోల్ లో పెట్టాలని ఆర్బీఐ పేర్కొంది. ఏమి చేసినా రైతులకు మహిళలకు యువకులకు ఉన్న ముసలి వాళ్లకు పెంచే వయోపరిమితిని తగ్గించి యువకులకు ఉద్యోగాలు ఇస్తే బాగుంటుందని ఆర్బీఐ పేర్కొంది. 61 సంవత్సరం దాటిన వ్యక్తి ఎలా పనిచేస్తాడు అని ప్రశ్న. అలాగే ఏ రూల్స్ లేకుండా రాజకీయాల్లో 90 ఏళ్ల వరకు చేస్తున్నారు ఎందుకు చేస్తున్నారు మంత్రులు అయితున్నారు ముఖ్యమంత్రిలైతున్నారు సీఎంలైతున్నారు ఎందుకు అవుతున్నారు దానికి ఎందుకు వయోపరిమితి లేదని ఆర్బిఐ వండుబడింది. ఏది ఏమైనా రాజకీయ ఒత్తిళ్లకు కేంద్ర ప్రభుత్వం వంగి నమస్కారాలు పెడుతుందని ఆర్బిఐ పేర్కొంది. ఇలాంటి అప్పుడు ఏ రాష్ట్రాలు ఎలా ఉ న్నాయి? వాటి యొక్క పరిస్థితి ఏంది సబ్సిడీలతో ఏమి జరుగుతుందో తెలుసుకొని వాటి యొక్క నియంత్రించి తగ్గిపోతాయా పెరిగిపోతాయని సామాజిక దృక్పథంతో వాటిని ఉ పయోగించుకోవాలని మార్బై తెలిపింది. ఇప్పటివరకు ఏపీలో గాని తెలంగాణలో గాని కొన్ని తారణాలు గాని కొన్ని విలేజెస్ గాని మారుమూల గ్రామాలు నడవడానికి రోడ్డు లేని పరిస్థితిలో ఉన్న ఊర్లను ఏమంటామని ప్రశ్నించింది. నిత్యం తిరుగుతున్నామని మంత్రులు ఏం చేస్తున్నారు ఎలా ఖర్చు పెడుతున్నారు ఇంత ఖర్చు పెట్టినం అంత ఖర్చు పెట్టినం చెప్పడమే తప్ప ఏ విలేజ్ లకు ఎంత ఖర్చు పెట్టడం లేదని ఆర్బిఐ పేర్కొంది. %=దీఱ% ప్రకారం చేసినటువంటి రాష్ట్రాలు కొన్ని ముందంజలో ఉన్నాయని వారు తెలిపారు సామాజికంగా ఆర్థికంగా ఎదిగే మూలిక సదుపాయాలు కల్పించడంలో ముందుండాలి గాని రాజకీయ నాయకులే వాళ్ళ ఆస్తులు పెంచుకోవడం వారి యొక్క పరిపాలన విధానం మార్చుకోవడం తండ లేకపోతే కొడుకు లేకపోతే తండ్రి ఇలాంటి వర్ణామాల మధ్య రాష్ట్ర రాజకీయాల్లో మేల్కొల్పే విధంగా ఉ ండాలని వారు పేర్కొన్నారు. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించవలసిన విషయం ఏంటంటే ఫ్రీ చదువు ఫ్రీ హాస్పిటల్ అంటే ఫ్రీ వైద్యం గవర్నమెంట్ స్కూలు ఉండంగా ప్రైవేట్ స్కూల్లో ఎందుకు ముందుకు వస్తున్నాయని వాళ్ళు ప్రశ్నించారు. చదువు ఒకటి అలాగే వైద్యం ఒకటి విధిగా చేయిస్తే చాలు లేని పోనీ ఫ్రీ ఫార్మాలాలు ఎందుకో పనికి రావని వారు తెలిపారు ఇది సామాజిక పౌరులకు బాగా తెలుసుకోవాల్సిన విషయం అని వారు తెలిపారు.

## యువత మత్తు పదార్థాల వినియోగం పై జాగ్రత్తగా ఉండాలి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో నెహ్రూ యువ కేంద్ర, సంగారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో జిల్లా స్థాయి మత్తుపదార్థాల వినియోగము- దుష్పరిణామాలు అనే అంశముపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్వైకే రిసోర్స్ పర్సన్ మురళి మాట్లాడుతూ వివిధ రూపాలలో నేటి యువత మరియు విద్యార్థులు మత్తుపదార్థాలను స్వీకరిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, జీవితము అమూల్యమైనదని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాకుండా మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ కు అందించి మత్తు పదార్థాల వినియోగాన్ని రూపుమాపాలని తెలిపినారు. మత్తు పదార్థాల వినియోగము వల్ల వ్యక్తులకు మానసిక సమస్యలే కాకుండా అనేక ఆరోగ్యకరమైన సమస్యలు వస్తాయని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ సీఐ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగము ప్రధానంగా గంజాయి, హెరాయిన్, ఆల్ఫ్రెజ్జుల్ ,గుడుంబా ఎక్కువగా పెరిగిందని, వీటి బారిన యువత ఎక్కువగా పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలను అమ్మినా, కొన్నా నేరమని, అట్టి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్కు తెలియజేయాలని, తెలియజేసిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపినారు. మరియొక అతిథి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐ అనుదీప్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను వినియోగించి యువత తమ జీవితాలను నాశనం చేసుకోరాదని, మనమందరము ఉమ్మడిగా మత్తుపదార్థాల వినియోగముపై పోరాటము చేయవలసిన అవసరం ఏర్పడిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమతీ దేవి, డాక్టర్ సదయకుమార్, నెహ్రూ యువకేంద్రకు చెందిన అనిల్ రెడ్డి, అజయ్, సాయిరాం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చూపరులను కనువిందు చేస్తున్న రామచిలుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని రైకోడ్ మండలం ఇందూర్ గ్రామంలో చిలకల సంఖ్య బాగా పెరిగింది. దీనికి కారణం దాదాపుగా ప్రతి ఇంటి వద్ద జామ చెట్లు రెండు మూడు పెంచుకోవడం ఇందులో భాగంగా ప్రతిరోజు జామకాయల కోసం రామచిలుకలు రావడంతో చూపరులను కనువిందు చేస్తున్నాయి. ఈ సన్నివేశం ఏమిటంటే రామచిలుకను చూడాలంటే హైదరాబాదులోని మ్యూజియంలో చూడాలి హైదరాబాదులో ఉన్నటువంటి కోటీశ్వరులు కూడా రామచిలుకను చూడాలంటే మ్యూజియం పోయి చూడాలి కాని ఇక్కడ రైకోడ్ మండలంలో ఇందూరులో ప్రతి ఇంటికి జామ చెట్లు పెంచడంతో ఇంటిముందే పొద్దున లేవగానే రామచిలుకలను చూసి సంతోష పడుతున్నారు. ఇందుకు కారణం ప్రతి ఇంటికి జామ చెట్లు పెట్టుకోవడం ప్రతి ఇంటి చుట్లు చెట్లను పెంచుకోవడం ఎంతో మేలని ఆ యొక్క గ్రామ ఇందూరు విలేజ్లో ఉన్నటువంటి ప్రజలు చెబుతున్నారు. చింత చెట్లు గాని జామ చెట్లు గాని మెరుపు చెట్లు గాని పత్తి గాని ప్రతి ఒక్క పంట మా విలేజ్లో పండుతుంది కాబట్టి శనిగలు పెసలు మరియు చిరుధాన్యాలు అన్ని పండిచ్చేటటువంటి గ్రామమైన ఇందూరులో చిలుకల సంఖ్య బాగా పెరిగింది. దీనికి కారణం చిరుధాన్యాలతో సహా పండ్ల తోటలు పెంచడం కూడా కనీసం దానిమ్మ తోటలు గాని దానిమ్మ పనులు చెట్లు గాని ఏదో రెండు మూడు రకాల చెట్లను పెంచుకోవడం ఆనవాయితీగా వస్తున్నటువంటి ఇందూరులో చిలకల సంఖ్య పెరిగినది. ఇలాంటప్పుడు మన తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి విలేజ్ లకు రాయితీలు ఇవ్వదు అడ్డమైనటువంటి మారుమూల గ్రామమైన విలేజ్ లకు పథకాలు ఇవ్వదు సంగారెడ్డిలో పక్కకు ఉన్నటువంటి విలేజ్ లో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాయి కానీ బ్యాక్వర్డ్ ఏరియా అని దీనికి ఒక పదం ఉంటుంది దానికి ఇలాంటి పథకాలు ఇవ్వదు. అక్కడున్నటువంటి ప్రజలు కూడా గవర్నమెంట్ తో సంబంధం లేకుండా వారి పని వాళ్లు చేసుకుంటూ పోతుంటారు దీనికి కారణం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు ఒకటి కాదు రెండు కాదు చెప్పు కుట్టబోతే చాలా ఉంటాయి కానీ అంతవరకు పోకూడదు ఈ రామచిలకల మటుకు మాట్లాడుకుందాం కనుముందు చేస్తున్నాయి కాబట్టి ఇలాంటి పరిస్థితి ఈ లొకేషన్ వస్తుందని మన అందరిలో కలవర పడుతున్నటువంటి రామచిలుకల సందడి విని సంతోషిద్దాం.

## సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిజి అఖిలాశ బిస్త్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిజి అఖిలాశ బిస్త్ బస్తి. ముఖ్యంగా మారకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటుచేసిన సంగారెడ్డి జిల్లా నార్కొటిక్ బ్రాంచ్ ద్వారా ఫలితాలు సిబ్బంది కొరత ఉన్నప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బావుంది అని డీజీ శ్రీమతి అఖిలేష్ బస్తి ఐపీఎస్ గారు తెలిపారు. ఆమె రావడంతో ఎస్పీ రూపేష్ గౌరవ వందనం చేసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించినట్లు గౌరవ డిజి శ్రీమతి అఖిలా బిస్త్ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ సహకారం మధ్యాహ్నం తనిఖీలలో ముందంజలో ఉందని ఆమె తెలిపారు, జహీరాబాద్ నారాయణఖేడ్ చూసినట్లయితే ఎస్పీ రూపేష్ గారు నార్కొటిక్ బ్రాంచ్ మారకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు గడ్డదిట్టంగా చేస్తున్నారని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు సంగారెడ్డి జిల్లాలో ఎక్కడ పోలీసులు తనిఖీ చేసిన గంజాయి గానీ డ్రెస్ గానీ ఎలాంటి మత్తు పదార్థాలు కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పై అధికారులు ఇలాగ వచ్చి తనిఖీలు చేయడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఎప్పుడు తనిఖీల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి టీమును వారు తరచుగా తనిఖీలు చేస్తూ ఉంటారని ఇలాంటి సందర్భాల్లో ఆయా శాఖల వారు వారి పని వారు చేస్తారని ఆయన తెలిపారు.

## తూప్రాలో కీర్తన గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన వైస్ చైర్మన్ శ్రీనివాస్



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : వ్యాపారత్మకంగా దినదిన అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ మున్సిపల్ పట్టణానికి నూతనంగా కీర్తన గోల్డ్ లోన్స్ బ్రాంచ్ రావడం ఈ ప్రాంత ప్రజలకు మరింత ఉపయోగపడుతుందని తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందల శ్రీనివాస్ తెలిపారు, తూప్రాన్ లో నూతనంగా ఏర్పాటు ఆయిన కీర్తన గోల్డ్ లోన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా కీర్తనా గోల్డ్ లోన్స్ వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు బంగారంపై అతి తక్కువ వడ్డీ రేటు తో ఎక్కువ డబ్బులు ఇస్తుందని ప్రజలకు తక్కువ వడ్డీ రేటు తో రుణాలు ఇవ్వాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా కీర్తన గోల్డ్ లోన్స్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో కలిపి 600 గోల్డ్ లోన్ కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు విజయవాడ కేంద్రంగా కీర్తన గోల్డ్ లోన్ స్థాపించి విస్తరిస్తూ తెలంగాణ ఆంధ్రా లో 500 బ్రాంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు గజ్వేల్, మేడ్చల్,తూప్రాన్, రామాయంపేట,చేగుంట, కామారెడ్డి ప్రాంతాలలో అందరికీ అందుబాటులో ఉండడానికి కీర్తన గోల్డ్ లోన్స్ బ్రాంచ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు తులం 22 క్యారెట్ల బంగారానికి 56 వేల నుండి 60 వేల వరకు ఇస్తామని కేవలం 75 పైసల రెడ్డితో రుణాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, రాజుకీర్తన గోల్డ్ అసిస్టెంట్, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, క్లస్టర్ మేనేజర్ భాస్కర్ బ్రాంచ్ మేనేజర్ ఐలేంధర్ గౌడ్ ఆపరేటర్ మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## హిందూ స్మశాన వాటికలో వసతులు కల్పించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి పట్టణంలో పోతిరెడ్డిపల్లి లోని హిందూ స్మశాన వాటికలో కనీస వసతులు కల్పించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ డిమాండ్ చేశారు. స్మశాన వాటికలోని సమస్యలను బుధవారం పరిశీలించారు. 10, 11, 12, వాటిల్లో ప్రజలు స్మశాన వాటిక వినియోగించుకుంటున్నారని తెలిపారు. స్మశాన వాటికలో నీరు లేక స్నానాలే గాని కాలు చేతులు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి వాటిలిందని వారు తెలిపారు. ఇప్పుడు ఏసినటువంటి బోరు కూడా పాడైపోయింది కాబట్టి ఇబ్బంది లేకుండా బోరు వేయించి త్రాగునీరు బోరు ఇతర వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచినా ఎన్నిసార్లు చెప్పినా సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని వార్డు సభ్యులు ఎవరు పట్టించుకోవడంలేదని ఫోరం ఫర్ బెటర్ శ్రీధర్ డిమాండ్ చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పట్టించుకోని స్మశాన వాటిక యొక్క పనితీరును పరిశీలించి స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఒక ట్యాంక్ లేదు బోర్ లేదు వచ్చిన వారికి ఏం చేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఎందుకు ఒక ట్యాంకు కట్టించి ఒక బోరు వేయిస్తే స్మశాన వాటిక వినియోములకు వస్తుందని వారు తెలిపారు. హిందూ సమాజ కోసం హిందూ స్మశాన వాటికలు కల్పించడంలో వైఫల్యం చూపుతున్నారని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రార్ధన లేకుండా హిందువు స్మశాన వాటికలు తప్పకుండా కల్పించాలని ఆయన తెలిపారు.

## మహిళలు ఆరోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండాలి



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కామర్స్ విభాగము మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మన హాస్పిటల్ వారి సహకారంతో స్త్రీల సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మన హాస్పిటల్ డాక్టర్ సబితా మాట్లాడుతూ స్త్రీలు అనేక రకాలైన సమస్యలతో ఇబ్బంది పడుతుంటారని, వారికి కుటుంబ సమస్యలతో పాటు ఇతర అనేక రకాలైన ఆరోగ్య, మానసిక సమస్యలు వస్తాయని వాటి వల్ల ఒక వయస్సు వచ్చిన తర్వాత క్యాన్సర్ వంటి వ్యాధులు కి కారణం అవుతాయని తెలిపినారు. కావున మహిళలు, విద్యార్థినిలు తమకు వచ్చే ఆరోగ్య సమస్యలు కు సంబంధించి డాక్టర్ను సంప్రదించాలని, ప్రధానంగా 40 సంవత్సరాలు దాటిన తర్వాత మహిళలు క్యాన్సర్, ఇతర ప్రమాదకరమైన వ్యాధులకు గురి కావడం జరుగుతుందని, వాటిపై అవగాహన కలిగి ఉండి ముందే జాగ్రత్త పడితే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు. మహిళలకు సమాజంలో గాని, కుటుంబంలో గాని అనేక రకాలైన ఒత్తిళ్ల వల్ల మానసిక సమస్యలు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించుటకు ఎప్పుడు సంతోషంగా ఉండడానికి ప్రయత్నించాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే డాక్టర్ను సంప్రదించి రోగాన్ని నిర్ధారించుకొని నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపినారు. ప్రధానంగా మహిళలకు పురుషుల కంటే విభిన్నమైన ఆరోగ్య సమస్యలు ఉండడం వల్ల వారు మానసిక ఒత్తిడికి గురి కావడం సహజమని, ఈ మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి వ్యాయామం , యోగ ప్రాణాయామం వంటి వాటిని మహిళలు కూడా అనుసరించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మన హాస్పిటల్ కి సంబంధించిన ఇతర డాక్టర్లు, కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగ అధిపతి జ్యోతి ,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఉమామహేశ్వరి, ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ రాము కి రావలసిన వేతనం ఇప్పించిన

### - బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... "మోనో తరిలం కంపెనీ" లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ రాము ని ఇబ్బంది పెట్టరు... రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు.. డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసిన మైనం పల్లి.....

### - మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మనోహరబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొంపల్లి నుండి తూప్రాన్ వరకు భారీ కటౌట్లతో కాంగ్రెస్ జెండాలతో కార్లు బైక్ లు కలిపి వెయ్యి వాహనాలతో భారీ ర్యాలీ గా బైక్ కార్ లతో ర్యాలీ తీసి ఘన స్వాగతం పలికారు. పుట్టినరోజు శుభాకాంక్షలు మైనం పల్లి అన్న అంటూ శుభాకాంక్షల నినాదాల మధ్య సభకు చేరుకున్న మైనం పల్లి హనుమంతరావు మొదట కల్లకల్ బంగరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మనోహరబాద్ ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం మనోహరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేసి మహిపాల్ రెడ్డి, మైనం పల్లి ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం, నాచారం కి బయలుదేరారు.అనంతరం పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిద్ధిపేట ఇంచార్జి తీగల హరికృష్ణ,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మనోహరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్,మండల మైనార్టీ నాయకులు జావీద్ పాషా,మండల ఉప సర్పంచ్ల ఫోరం మన్నే ధర్మేందర్, తూప్రాన్ మనోహరాబాద్ మేడ్చల్ ప్రాంతాల నుండి భారీగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రాగా అందరి సమక్షంలో కేకును కట్ చేశారు, అనంతరం మహిపాల్ రెడ్డి కేకు ను హనుమంతరావుకు తినిపించారు, కార్యకర్తలు నాయకులు నినాదాలు మధ్య జన్మదిన వేడుకలు భారీగా నిర్వహించారు,అనంతరం సఫాయి కార్మికులకు చీరలను పంపిణీ చేయగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడి కి నాగారం బీజేపీ నిరసన కార్యక్రమలు..




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ..బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల, నాయకుల దాడికి నిరసనగా నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి చౌరస్తా వద్ద నాగారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నీరసన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మునిగంటి సురేష్, కౌన్సిలర్లు బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ ,నాగారం బీజేపి ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి ,కొండబోయిన నాగరాజ్ యాదవ్ ,ఆర్ రవిందర్ రెడ్డి ,బీజేపీ నాయకులు మంచాల మహేందర్ ,నక్క కిషోర్ గౌడ్, తడసిన సూర్య శేఖర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్ రావు, కర్ర వెంకటేశ్వర్, సురేందర్ రెడ్డి, కౌకుట్ల రాహుల్ రెడ్డి, జూపల్లి నరేశ్ ,వల్లాల శ్రీనివాస్, మాదవరావు, బానుచందర్ ,పెద్ది రెడ్డి ప్రసాద్, కొండల్ రెడ్డి ,పోడవల రవి, కుమార్ యదవ్ ,వెంకటచారి , రమణాచారి, శ్రీకాంత్ గౌడ్, మహిళా నేతలు జోతి పాండే, శైలజ , విజయలక్ష్మీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తూన్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




వాస్తవ తెలంగాణ శంషాబాద్: కాంగ్రెస్ పార్టీ చేస్తూన్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు, శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు తాళ్ల జయమ్మ ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలోకి నూతనంగా చేరిన వారందరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ వార్డు సభ్యురాలు జయమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై పార్టీలో చేరారని అన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలుఏర్పాటు..త్వరలో టెండర్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. .మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను.వేగవంతంచేయాలన్నారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అలాంటి భూముల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు నిర్వహణకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉన్న ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చర్యలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశంఉంటుందని.వివరించారు ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఐడిఓసి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో నర్సాపూర్లో దేవస్థానం భూమి 100 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ఇంకో 50 ఎకరాల భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలో టోటల్ సబ్ స్టేషన్స్ 75 ఉన్నాయని సర్వే నెంబర్లు వారీగానివేదికలుఅందజేసే విధంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు సూచించినట్లు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శశికళ, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఏ శంకర్, డి.ఇ చాంద్ షరీఫ్ పాషా, ఎ.డి మోహన్ ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట..



కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వరస్వామి క్షేత్రమైన తిరుమలలో ఈ నెల 10 నుంచి వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. అయితే, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు కల్పించడం సాధ్యం కాదని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనాల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఆయా కౌంటర్లలోనే టోకెన్లు జారీ చేస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే తిరుపతిలో బుధవారం రాత్రి టోకెన్ల కోసం భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తోపులాట జరిగింది.

శ్రీనివాసం వద్ద తోపులాటలో తమిళనాడులోని సేలంకు చెందిన భక్తురాలు ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు.

# ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్ల వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఓఆర్‌ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని, సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారని మోదీ వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా.. చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేళ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయిందని, వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామని, హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందన్నారు. 180 కి.మీ. వేగంతో వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు ట్రయల్ రన్ పూర్తి అయిందన్నారు. త్వరలోనే బుల్లెట్ రైలు సాకారం అవుతుందని, పదేళ్లలో 30 వేల కి.మీ. రైల్వే లైన్లు నిర్మించామని అన్నారు. నాలుగు విభాగాలుగా రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామని, మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మూరుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్, ఒడిషా, తెలంగాణలో.. కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని, రైల్వే ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో వర్చ్యువల్‌గా పాల్గొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పలువురు ప్రజా ప్రతి నిధులు హాజరయ్యారు.



సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది.

కాగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, వి.సోమన్న, రవనీత్ సింగ్, బండి సంజయ్, గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, తదితరులు హాజరయ్యారు. కాగా ఈ నెల7వ తేదీ నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్‌ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.



ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు.

ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# ఒక్క విద్యార్థి కూడా లేని 2097 పాఠశాలలు

**హైదరాబాద్ :** దేశంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు మరింత దిగజారిపోతున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్‌ఈ) ప్లస్ ఒక నివేదిక రిలీజ్ చేసింది. అందులో ఆసక్తి గొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. ఒక వైపు వసతి గృహాలు, మరో వైపు గురుకులాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్తున్న అధికారులకు సాధారణ పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. గురుకులాల కోసం కార్పొరేట్ స్థాయిలో భవనాలను నిర్మించి పేద, మధ్య తరగతి పిల్లలకు విద్య అందిస్తోంది. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మారుస్తామని చెప్తున్న ప్రభుత్వాధికారులకు కొన్ని పాఠశాలలు తలనొప్పిగా మారాయి. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య మరింత దిగజారుతుందనేందుకు నిదర్శనంగా 2,000 పాఠశాలల్లో విద్యార్థులు లేరని ఖాళీ తరగతి గదులు మాత్రమే ఉన్నాయని విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక చెప్తోంది. 2023-24కి సంబంధించిన జఆమొఇ ప్లస్ నివేదిక ప్రకారం.. మొత్తం 2,097 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని పేర్కొంది. ఇది రాష్ట్రంలో పాఠశాల విద్య పరిస్థితిని హైలైట్ చేస్తుంది. పశ్చిమ బెంగాల్ 3,254, రాజస్తాన్ 2,167 పాఠశాలల తర్వాత జీరో ఎన్‌రోల్‌మెంట్‌లతో అధిక సంఖ్యలో పాఠశాలలతో తెలంగాణ దేశంలోనే మూడో రాష్ట్రంగా నిలిచింది. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్నప్పటికీ, పాఠశాలల్లో 2,000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. మొత్తం 88,429 మంది విద్యార్థులతో 5,985 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని వెలుగులోకి వచ్చిన మరో ఆశ్చర్యకరమైన సమాచారం. 2023-24 విద్యా సంవత్సరంలో అన్ని మేనేజ్‌మెంట్ల కింద మొత్తం 72,93,644 మంది విద్యార్థులు, 3,41,460 మంది టీచర్లతో రాష్ట్రం 42,901 పాఠశాలలకు నిలయంగా




మారింది. ఇంకా, ప్రభుత్వ పాఠశాలల్లో 2021-22లో 33,03,699 నుంచి 2022-23లో 30,09,212కి 2023-24 విద్యా సంవత్సరంలో 27,79,713కి తగ్గింది. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు సున్నా డ్రాపౌట్ రేటు నమోదైంది. అయినప్పటికీ సెకండరీ స్థాయిలో 13.3 శాతం బాలురు, 9.5 శాతం బాలికలు పాఠశాలకు రావడం మానివేయడంతో డ్రాపౌట్ రేటు 11.4 శాతానికి పెరిగింది. పై స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఇంకా, 42,901 పాఠశాలల్లో 11.8 శాతం 10 కంటే తక్కువ విద్యార్థుల నమోదు చేసింది కేవలం 8.7 శాతం పాఠశాలల్లో మాత్రమే 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. బాలికలు, బాలురకు మరుగుదొడ్లు లేని పాఠశాలల గురించి కూడా నివేదిక పేర్కొంది. 29,383 బాలికల పాఠశాలల్లో 2,017 మరుగుదొడ్లు లేవని, మిగిలిన వాటిలో 2,277 మరుగుదొడ్లు పనిచేయడం లేదని, బాలుర విషయానికొస్తే 28,689 పాఠశాలల్లో 4,823 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, 2,618 పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపింది.

## గురుకుల విద్యార్థి శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్సీ కవిత

**ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాంకిడీ ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృతిచెందిన బాలిక శైలజ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. శైలజ చిత్రపటానికి కవిత పూలమాల వేసి నివాళు లర్పించారు. గతంలో నిమ్స్ ఆస్పత్రిలో శైలజ చికిత్స పొందే క్రమంలో ఎమ్మెల్సీ కవిత పరామర్శించిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతూ శైలజ మరణించిన విషయం తెలిసి చలించిన ఎమ్మెల్సీ కవిత %ొ% ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. దాంతో అప్పుడు ప్రకటించిన రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని స్వయంగా బాలిక నివాసానికి వెళ్లి అందించారు. శైలజ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత వెంట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## పాఠశాల ఆవరణ, తరగతులను శుభ్రంగా ఉంచాలి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి మరియు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క తరగతి గదులు, పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఉన్నందున వారి యొక్క సహకారం తీసుకొని పాఠశాలను మరియు తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా తరగతి వారీగా ప్రాథమిక స్థాయిలో రావలసిన సామర్థ్యాలను అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భానుప్రకాష్,టీచర్ సుజాత,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## గురుకులాల్లోని సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం..

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు,టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ .గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు,టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వతరగతిప్రవేశాలు,టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్,మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం దరఖాస్తులను https://tgcet.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:1. కులం సర్టిఫికేట్ నెంబరు .2. ఆదాయం సర్టిఫికెట్ నెంబరు .3. ఆధార్ కార్డు నెంబర్ 4. బర్త్ సర్టిఫికేట్ .5. ఫొటోలు.6.

## "డ్రగ్స్ రహితసమాజం కోసం యువత కృషి చేయండి .



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆఖరి శాఖ సీలు శ్రీనివాస్ రెడ్డి మరియు, అనుదీప్ తెలిపారు. బుధవారం తార డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత మరకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు . తార డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో జిల్లా స్థాయి మత్తు పదార్థాల వినియోగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వివిధ రూపాలలో నేటి యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలను స్వీకరిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జీవితం అమూల్యమైందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్కు అందించి వినియోగాన్ని రూపుమాపాలని తెలిపారు. మత్తు పదార్థాలకు మానసికంగా అనేక ఆరోగ్యకరమైన సమస్యలు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం ప్రధానంగా గంజాయి ఆల్ఫా జాల్ గుడుంబా ఎక్కువగా పెరిగిందని వీటి బారిన యువత ఎక్కువగా పడి జీవితాలను నాశనం చేసుకో ఉన్నారని మత్తు పదార్థాలను అమ్మినా కొన్న నేరమని మట్టి మట్టి పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ ఆప్కారి శాఖకు తెలియజేయాలని వారి యొక్క వివరాలు గొప్పగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ అందిప్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను వినియోగించి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవాలని మనందరం ఉమ్మడిగా మత్తు పదార్థాలను వినియోగంపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ యొక్క రిసార్ట్స్ పర్సన్ మురళి, ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్, జగదీష్, నిర్మల, సునీత, వాలంటీర్లు అనిల్ రెడ్డి సాయిరాం అజయ్ పాల్గొన్నారు.

## నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు



**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం**
**జనవరి 20వ తేదీ లోపు నూతన రిజర్వాయర్ల ప్రారంభం..**
**శరవేగంగా పెండింగ్ పనులు పూర్తి చేయండి..**
**వచ్చే వేసవికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి..**
**తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక**

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఈనెల 20వ తేదీ లోపు బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతన రిజర్వాయర్లను ప్రారంభించనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. జలమండలి అధికారులు, మున్సిపల్ చైర్మన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్చెరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు పైప్ లైన్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ, లాలాబావి కాలనీ,బంధం కొమ్ము లలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని.. 20వ తేదీ లోపు ప్రారంభిస్తామని తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు. ఓ ఆర్ ఆర్ అవతల బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతన గృహాలకు, అపార్ట్మెంట్లకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాలిటీల నుండి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 15,000 మంది లబ్ధిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. నూతన రిజర్వాయర్ల ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి ఎద్దడి పేరుతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్, శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794